తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
30 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# గుర్తింపు సంఘ నాయకులతో జీఎం సమావేశం..

## వివిధ అంశాలపై చర్చించిన నాయకులు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో గుర్తింపు సంఘ ప్రతినిధులు.. ఆర్జీ-1లోని వివిధ విభాగాల అధికారులతో జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ బుధవారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు పరిష్కరించామన్నారు.మరికొన్ని జరుగాల్సి ఉన్నాయని పేర్కొన్నారు.అన్నింటికి సానుకుల వాతావరణంలో పరిష్కారం జరుగుతాయని తెలిపారు.గుర్తింపు సంఘ ప్రతినిధులు..వివిధ సమస్యల మీద చర్చించారు.ఎజెండా అంశాలు ఆర్జీ-1ఏరియా లెవెల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం ప్రత్యేకంగా కొన్ని అంశాలను పేర్కొన్నదన్నారు.అక్టోబర్ 2025 స్టక్చర్ కమిటీ డిమాండ్లు నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) అజెండా అంశాలు జీడీకే.5వ ఇంక్లయిన్ ఏరియాలో ఉన్న సింగరేణి కమ్యూనిటీ హాల్ గత కొంతకాలంగా ఖాళీగా ఉంటుంది.కమ్యూనిటీ హాల్‌ను రిపేర్‌చేసి నడపాలని, లేకపోతే కొంత మంది రాజకీయ నాయకులు ఆక్యుపై చేసుకునే అవకాశం ఉంది.జీడీకే.11వ ఇంక్లయిన్ కార్మికులు డ్యూటీకిపోతున్న దారిలో వర్షాలు పడుతున్నందువలన ఆదారి మొత్తం బురద అయినది.వాహనాలు దిగబడి కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి సిసి రోడ్డు వేయాలి.పవర్‌హౌస్‌కాలనీ, జీఎం కాలనీ, గాంధీనగర్ కాలనీలలో చెత్త రోడ్లమీద పోస్తున్నారు.చెత్తకుండీలు పగిలిపోయినవి. డంప్ యాడ్‌లో ఉన్న కుండీలు పెద్దగా కట్టివ్వాలి.చెత్త బయటకు రాకుండా ఉండేవిధంగా ఉండాలి.
యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు 190 మస్టర్లు గత మూడు సంవత్సరాలలో ఏదో ఒక సంవత్సరంలో ఉండాలని ఉంది.ఇది లేకుండానే అర్హత ఇవ్వాలి.యాక్టింగ్ చేస్తున్న బిసి కులాలకు చెందిన కార్మికులకు గత మూడు సంవత్సరాలలో 150 యాక్టింగ్ ౣ మస్టర్లు ఉండాలని ఉంది. దీనిని 150 నుండి 100 యాక్టింగ్ మస్టర్లకు తగ్గించాలి, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారికి గత మూడు సంవత్సరాలలో కలిపి కనీసం 75 యాక్టింగ్ మస్టర్లు ఉండాలని ఉంది,కానీ వారికి 60 యాక్టింగ్ మస్టర్లకు తగ్గించి ఇవ్వాలి.దీని వలన యాక్టింగ్ చేసే కార్మికులకు ప్రమోషన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి యాక్టింగ్ మస్టర్లు తగ్గించాలి.ఆర్జీ-1 ఏరియాలో ఉన్న క్వార్టర్లపై కరెంటు సర్వీస్ కేబుల్ పోల్ నుండి క్వార్టర్లకు ఇస్తున్నారు, కేబుల్ క్వార్టర్ల మీద ఉన్నందువలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.ప్రతి క్వార్టర్‌పైన కరెంట్ కేబుల్స్ ఇనుప రాడ్‌తో పిల్లర్‌వేసిపైకి లేపాలి.జీడీకే.2,2ఏ ఇంక్లయిన్ గనికి వెళ్లే మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్స్ వేయగలరు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, యస్ఓటు జియం చంద్రశ్రేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, ఏజంట్ చిలుక శ్రీనివాస్,యల్.ం మేష్,ఒసి.5ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,ఎజియం ఐఇడి ఆంజనేయులు,అధికారులు బీమా, జితేందర్‌సింగ్,వరప్రసాద్,ధనలక్ష్మిభాయి, ఫైడిశ్వర్, సీనియర్ పివోలు శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, వీరారెడ్డి, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీను, మాదన మహేష్, వెంకటరెడ్డి, సిద్దమల్ల రాజు, విజయలక్ష్మి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో జనంసాక్షి (అక్టోబర్ 29)**
తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ న్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అందరు అధికారులు అందుబాటు లో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్లపై పశువులను సంచరించకుండా చూడాలి..

**- యజమానులకు రూ.10వేలు జరిమానా..**

**- అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
యజమానులు పశువులను రోడ్లపై సంచరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్, రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.గత సెప్టెంబర్ 23వ తేదీ నుండి రోడ్లపై సంచరిస్తున్న గోవులను రామగుండం నగరపాలక సంస్థ ఆద్వర్యంలో సంజయ్‌గాంధీనగర్ లో ఏర్పాటు చేసిన గోశాలకు తరలించి సంరక్షించడం జరుగుతున్నదని ఆమె పేర్కొన్నారు.ఇప్పటి వరకు 77 పశు వులను గోశాలకు తరలించగా యజమానులు జరిమానా చెల్లించి 31 పశువులను విడిపించుకొని వెళ్ళడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ గోశాల నుండి తమ పశువులను విడిపించుకోవడానికి యజమానులు ఇక నుండి రూ.10వేలు జరిమానాతో పాటు రోజుకు రూ.250 రూపాయల చొప్పున నిర్వహణా రుసుం చెల్లించాల్సి ఉంటుందని ఆమె వివరించారు.ఇప్పటివరకు రోడ్లపై తిరుగుతున్న గోవులను మాత్రమే గోశాలకు తరలించగా ఇక ముందు రోడ్లపై కనిపిస్తే గేదెలను కూడా తరలించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.యజమానులు పశువులను రోడ్లపై సంచరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# ఎన్టీపీసీ దీప్తి మహిళ సమితి ఉచిత కుట్టు శిక్షణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఎన్టీపీసీ సీఎస్ఆర్-సీడీ ద్వారా దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో ఎన్టీపీసీ చుట్టుపక్కల గ్రామాల మహిళలకు ప్రత్యేక ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో ఎన్టీపీసీ చుట్టుప్రక్కల గ్రామాల మహిళలకు మూడు నెలల ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ శిక్షణ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్,సాయిసేవ సమితిలో నిర్వహించనున్నామని ఎన్టీపీసీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.ఆసక్తి గల మహిళలు ఆధార్‌కార్డు జీరాక్స్,పాసుపోర్టు సైజు ఫోటోతో సంప్రదించాలని సూచించారు.ట్రైనింగ్ సమయం మూడు నెలలు, అర్హత 18నుంచి 35 సంవత్సరాల వయస్సు గల మహిళలు..చివరి తేదీ నవంబర్ 7వరకు ఉందని యాజమాన్యం తెలిపింది.రిజిస్ట్రేషన్ వివరాల కోసం జి.కార్తిక్ సెల్ 8106044670,చిలుముల శంకర్ సెల్ 9794180335లో సంప్రదించాలని కోరారు.50 మంది మహిళలకు మాత్రమే ఈ అవకాశం (లిమిటెడ్ సీట్స్ అవైలబుల్) ఉంటుందని యాజమాన్యం పేర్కొంది.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలుశిక్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన నలుగురిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరిచారు. ఒక్కొక్కరికి రూ.3 వేలు చొప్పున రూ.6 వేలు జరిమానా విధించారు.మెకానిక్‌గా పని చేస్తున్న వ్యక్తి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలు శిక్ష విధించారని ట్రాఫిక్ ఇన్‌స్పక్టర్ రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు.జైలుశిక్ష పడిన వ్యక్తిని కరీంనగర్ తరలించారు.

# హరీష్‌రావును పరామర్శించిన ప్రశాంత్..

గోదావరిఖని, జనంసాక్షి :
బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణరావు మంగళవారం స్వర్గస్తులయ్యారు.బుధవారం హైదరాబాద్ నానాక్రాంగూడ ఆయన నివాసంలో హరీష్‌రావును ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో రామగుండం కార్పొరేషన్ పార్టీ 56వ డివిజన్ ఇంచార్జి,రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి జిట్టవేన ప్రశాంత్‌ముదిరాజ్,తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం సంయుక్త కార్యదర్శి ఎనమనగండ్ల సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి మండలంలో భారీ వర్షం...

**వరి,పత్తి పంటలకు తీవ్ర నష్టం..**

**పలు గ్రామాల్లో ఇండ్లల్లోకి చేరిన వరద నీరు..**

6లో

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత..

6లో

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు



**వీణవంక అక్టోబర్ 29(జనం సాక్షి)** వీణవంక మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ముందస్తు సందర్భ ంగా జాతీయ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ గురించి కరీంనగర్ కమీషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు వ్యాస రచన పోటీలు స్థానిక పోలీస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించడ మైనది .గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె రాజిరెడ్డి అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా మంచి లక్ష్యాన్ని ఎన్నుకొని దానిని సాధించడానికి కృషి చేయాలని విద్యార్థి జీవితంలో ఎలాంటి కేసులు నమోదు కాకుండా చూసుకోవాలని విద్యార్థులు సత్ ప్రవర్తనతో మెలగాలని గంజాయి మత్తు లాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# బీసీ నూతన మండల కార్యవర్గం ఏర్పాటు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల సమావేశం

## బిసి మండల అధ్యక్షునిగా నేరెళ్ల సంతోష్



**గాంధారి, అక్టోబర్ 29 (జనం సాక్షి)**గాంధారి మండల కేంద్రంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం బీసీ నాయకులు నూతన ఎన్నిక సర్వసభ్య సమావేశం బుధవారం రోజున నిర్వహించారు.ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేందర్, ఆధ్వర్యంలో గాంధారి మండల జాతీయ బిసి సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల అధ్యక్షులుగా నేరెళ్ల సంతోష్, ఉపా ధ్యక్షునిగా చీమలవారు శ్రీనివాస్, దొల్లు లక్ష్మి నారాయణ, సరంపల్లి బాలకృష్ణ గౌడ్, జనరల్ సెక్రటరీగా నస్కంటి రవి, తాటిపాముల శివకుమార్, జాయింట్ సెక్రటరీగా వంజరి రాకేష్, ఆనంద్ రావు, కోశాధికారిగా సామల రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఆకుల రాకేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చింతల శంకర్, మాట్లాడుతూ.. బీసీలు ఆత్మీయంగా ఉండి మన హక్కుల్ని సాధించుకునేందుకు పోరాటం చేయాల్సిన అవ సరం ఎంతైనా ఉందని అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని రాజకీయాల్లో బీసీల సత్తా చాటాలని ఆయన అన్నారు. నూతన అధ్యక్షులు నేరెళ్ల సంతోష్ మాట్లా డుతూ.. బీసీలకు జరుగుతున్న అన్యాయలపై ఎదిరించి న్యాయంపై పోరాటం చేస్తామని అన్నా రు. ఎన్నో ఏళ్లుగా బీసీలు మోసపోతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కులల్లో యువకులల్లో చైతన్యం కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధారి టౌన్ అధ్యక్షులు తూర్పు ఉపాధ్యక్షులు తాటిపాముల సత్యం, జనరల్ సెక్రటరీ అరెకటిక మోతిలాల్, యూత్ అధ్యక్షులు సిందే నితిన్, ఉపాధ్యక్షులు పానకంటి నవీన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డివరి కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులను పరిశీలించడానికి వెళ్లి, వారి బాధలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం మండలంలోని ఉప్పల్వాయి, రామారెడ్డి లో సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినందుకు జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి రైతుల పక్షాన బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో కల్లాలలో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు రైతులకు అండగా ఉండి, సమస్యలను మన ప్రజా ప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు.

# సంతకాలు ఫోర్జరీ చేసిన టీచర్ బాలాజీని సర్వీస్ నుండి తొలిగించాలి

## విద్యార్థి సంఘాల డిమాండ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనం సాక్షి)**సంతకాలు ఫోర్జరీ చేసిన టీచర్ బాలాజీని నుంచి సర్వీస్ నుండి పూర్తిగా తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని.జిల్లా విద్యాశాఖ అధికారి ఎడి కి బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన విధులకు హాజరు కాకుండా ఫోర్జరీ సంతకాలతో జీతభత్యాలు పొందడం కోసం ప్రయత్నించిన టీచర్ బాలాజీని సస్పెండ్ చేయాలని ఎన్ ఎస్ యు ఐ, బివిఎం, ఎస్ఎఫ్ఐ, బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట మండలంలో అరెపల్లి తండ ప్రైమరీ పాఠశాల ఎస్జిటి టీచర్ ఎ బాలాజీ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం వల్ల జిల్లా విద్యాశాఖ అధికారి 2024 ఫిబ్రవరి 13 నాడు సంస్పెండ్ చేయడం జరిగింది. 2 నెలల 24 రోజుల తరువాత మళ్ళీ విధుల్లోకి తీసుకున్నారు. దీనిని అదునుగా చేసుకొని టీచర్ బాలాజీ తప్పుడు హాజరు పత్రాలని సృష్టించి సంతకాలను ఫోర్జరీ చేసినట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించి 12 ఆగస్టు 2025 నాడు మళ్ళీ సస్పెండ్ చేశారు.మళ్ళీ తిరిగి నెల 23 రోజుల్లోనే తిరిగి వీధుల్లోకి తీసుకున్నారు.టీచర్ బాలాజీ నివిషయంలో జరిగిన సంఘటనల ఆధారంగా పలుమార్లు జరిగిన సస్పెన్షన్ ఎత్తివేతలో భాగస్వామ్యం అయిన మరియు తప్పులు చేయడానికి సహకరించిన సహ ఉపాధ్యాయులను ఆయా మండల విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సిబ్బంది పై కమిటీ నియమించి పూర్తిపారదర్శకంగా జరిపి చర్యలు తీసుకొని దీని మూల కారణం అయిన టీచర్ బాలాజీ ని సస్పెండ్ చేసి సర్వీస్ నుండి తొలిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరెని సందీప్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఐకేపీ,ప్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు



**కథలాపూర్, అక్టోబర్ 29 (జనం సాక్షి )** కథలాపూర్ మండలం లోని పెగ్గర్ల, ఊట్పల్లి, భూషణరావుపేట, చింతకుంట, రాజారాం తండా, లలో గల ఐకెపి మరియు ఫ్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈరోజు ఏఎంసి చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ అలాగే ఎంపీడీవో శంకర్ ఎమ్మార్వో వినోద్ గార్లతో కలసి ప్రారంభించడం జరిగి ంది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్లలో పోసిన వరి ధాన్యం తడవకుండా ఉండేలా రైతులకు పత్రలు అందుబాటులో ఉంచ వలసిందిగా ఆయా సెంటర్ల సిబ్బందికి తెలిపారు, అదే విధంగా రైతులు కూడా ఎప్పటికప్పుడు తమ ధాన్యపు కుప్పలను పరిశీలి చుతూ అప్రమత్తంగా ఉండాలని సెంటర్లో పోసిన ప్రతి ఆఖరిగింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని దళారుల వద్దకు వెళ్లి ఆరు నెలలు చెమటోర్చి కష్టపడి పండించిన పంటను తక్కువ రేటుకు అమ్ముకోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆకుల శంకర్, జగన్ రావు, వాకిటి రాజారెడ్డి, కారపు గంగాధర్, రమేష్ నాయక్, సీఈఓ ఉషకోలాఅరున్, తలారి మోహన్, గడ్డం స్వామి రెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, గోపిడి మారుతి రెడ్డి, వేముల కృష్ణ, మాజీ సర్పంచ్ బైర మల్లేష్ యాదవ్, లోక నరసారెడ్డి, లింగారావు, బద్దం మహేందర్ రెడ్డి, లవన్ కుమార్, మండల కార్యవర్గ సభ్యుడు జవాజి రవి నియోజవర్గ ఎన్ఎస్ఈఐ ఇంచార్జ్ ఆకుల సంతోష్, ముదాం శేఖర్,తిరుపతి నాయక్, అంజాగౌడ్, అలాగే భూషణరావుపేట గ్రామ కార్యదర్శి ఎండి.గఫూర్ దాసరి పెద్ద అంజయ్య జావుడి.సంతోష్ రెడ్డి తదితర గ్రామస్తులు, రైతులు, అధికారులు, పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ మంథని ప్రఖండ ఆధ్వర్యంలో ఘనంగా గోపాష్టమి వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు మొదటిసారిగా చెప్పులు లేకుండా గో సంరక్షణకు వెళ్ళాడు ఆ రోజున తల్లి యశోద శ్రీకృష్ణుని చేతికి సంకల్ప దారాన్ని కట్టి కర్రలు మరియు నల్ల కమలం సమర్పించి గో సంరక్షణ కోసం అడవికి పంపింది .ఆ రోజు నుండే శ్రీకృష్ణుడిని గోపాల్ అని పిలుస్తారు. అయితే అలా శ్రీకృష్ణుడు వెళ్లిన రోజున కార్తీక శుక్లపక్ష అష్టమి తిథి ఉంది. అప్పటి నుంచి ఈ తిథిని గోపాష్టమి అంటారు. కార్తీక శుక్లపక్ష పాడ్యమి నుండి సప్తమి తిథి వరకు గోవర్ధన పర్వతానికి శ్రీకృష్ణుడు మరియు గోరక్షకులు పూజ నిర్వహించారు. వాస్తవానికి భారతీయ సంస్కృతి అనేది గోసంస్కృతి యొక్క స్వరూపం. హైందవ సంస్కృతిలో జరుపుకునే ప్రతి పండుగలలో గోవులను స్మరించుకుంటాం. గోమాతగా పూజిస్తూ గోవుకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తాం. ఇటువంటి గోమాతలకు శ్రీకృష్ణ పరమాత్ముడు కాపరిగా ఉన్నాడు. అయితే శ్రీకృష్ణుడి తొలిసారిగా గోవులను సంరక్షించేందుకు చెప్పులు లేకుండా వెళ్లిన కొలిచే మహా పర్వములలో గోపాష్టం ఒకటి. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ అడిగొప్పుల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రఖండ బాధ్యులు ఉపాధ్యక్షులు రావుల సతీష్, బోట్ల ఆంజనేయులు, ప్రఖండ కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, సత్సంగ్ ప్రముఖ మేడగొని రాజమౌళి గౌడ్, మందిర్ మట్ ప్రముఖ కొమరవెల్లి హరీష్, కనుకుంట్ల స్వామి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, బొడ్డు వెంకటేశ్వర్లు, బండి మహేష్, నాంపల్లి సతీష్, ఎరుకల పోచం, రావికంటి రేణుక, కొమరవెల్లి అన్నపూర్ణ, ఎల్లంకి హరి ప్రసాద్, భక్తులు హిందూ బంధువులు పరిషత్ బాధ్యులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిసి బిల్లుపై రాష్ట్ర ఎంపీలు రాజానామా చెయ్యండి

## అసెంబ్లీలో సై అంటూ కేంద్రంలో నై

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,రాష్ట్ర ఉభయ సభల్లో మార్చి 17 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వ ఆమోధంకై పంపిన బిల్ నెంబర్ 3,4 లకు సంబంధించిన రెండు బిల్లుల ప్రస్తావనే లేదని బీసీ సాధికారిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోలాస నరేందర్ అన్నారు. బుధవారం ఆయన బుధవారం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఎంపీలంతా రాజీనామా చేస్తే పార్లమెంటులో బీసీ బిల్లు పాస్ అవుతుందని అన్నారు.పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లులపై చర్చ లేకపోవడం పట్ల బీసీలకు సంబంధించిన రిజర్వేషన్ల అమలులో ఏమాత్రం జాతీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు.బీసీ రిజర్వేషన్లకు చెందిన బిల్లులు సుమారు 7 మసాల నుండి పార్లమెంట్లో ప్రవేశపెట్టక పోవడం,వాటిపై చర్చ లేకపోవడం చాల బాధాకరమన్నారు.రాష్ట్రానికి చెందిన 16 మంది జాతీయ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యుల్లో ఇద్దరు కేంద్ర మంత్రులు,14 మంది పార్లమెంటు సభ్యులు బీసీ ఓట్లతో గెలుపొందిన వారు బీసీ బిల్లుల గూర్చి మాట్లాడక పోవడం చాల అన్యా యమన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో ప్రశ్నిం చాలని, పార్లమెంటును స్తంభిం పజేయాలని, అవసరమైతే బీసీ జేఏసీ నేతలతో ఢిల్లీని దిగ్భం దించాల న్నారు.ఉభయ సభల్లో ఏకగ్రీవంగా బీసీ బిల్లులను ఆమో దించిన జాతీయ పార్టీలు,పార్లమెంట్లోఆ మోదించుట కేందుకు వెనుకడుగు వేస్తునా న్రన్నారు. రాష్ట్రంలో ఒక తీరు,కేంద్రంలో మరో తీరు ప్రవర్ధించడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు.ఎంపీలు 16 మంది మూకుమ్మడిగా రాజీనామ చేస్తే,మైనారిటీలో ఉన్న మోదీ సర్కార్ దెబ్బకు దిగివచ్చి,బీసీ బిల్లుల ఆమోదం తెలుపడం ఖాయమని, చట్టబద్ధంగా , శాస్త్రీయంగా, షెడ్యూల్ 9లో చేర్చుతుంద న్నారు. రిజర్వేషన్ల అమలుకు రాజీనామ చేసిన ఎంపీలకు ప్రజలు బ్రహ్మరథం పట్టి,బీసీ బిడ్డలు మెజారిటీతో మళ్ళీ గెలిపిస్తారన్నారు. కేంద్రం బీసీ బిల్లుల ఆమోదంలో నిర్లక్ష్యం చేస్తే,త్వరలో జరుగనున్న పార్లమెంటు సమావే శాల్లో ఎంపీలుప్రశ్నుకుంటే,రాష్ట్రఎంపీలఇండ్లుముట్టడిస్తామన్నారు.



# వాహనదారులకు బిగ్ అలెర్ట్.. సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనంసాక్షి)**వేములవాడ మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేస్తూ,వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించే ఆధునిక సీసీ కెమెరాలను బుధవారం వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలు,వేములవాడకు వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణనికి వచ్చే 05 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.వేములవాడ పరిధిలోని కోరుట్ల బస్టాండ్,సాయిరక్ష చౌరస్తా,పాత బ్రిడ్జి,తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల,ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ-చాలాన్ జారీ చేయబడుతాయన్నారు.ఈఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం,చోరీ వాహనాలను గుర్తించడం,అనుమానిత వాహనాలు గుర్తించడం,నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయన్నారు.పట్టణ ప్రజలు ,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదని, నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడకు చెందిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు, వ్యాపా రస్తులు,ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ,రూరల్ సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్,ఎస్ఐలు రామ్మోహన్, ఎల్లాగౌడ్, వెంకట్రాజం, ,రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

**మంథని, (జనంసాక్షి) :** కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో కాల్వశ్రీ రాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తల్లి రాధమ్మ ఇటీవల మరణించగ ఆమె చిత్రపటానికి పూలు వేసి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పుట్ట మధు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## పునరుజీవ పంట ఉత్పత్తులపై రైతులకు అవగాహన




**ముత్తారం అక్టోబర్ 29(జనంసాక్షి)** ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఆర్ఎ ప్రాజెక్టు లో భాగంగా బుధవారం రైతులకు శిక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్ ఏ ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ పునరుజీవ పంట ఉత్పత్తుల తోపాటు వివిధ అంశాలను రైతులకు వివరించారు .ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో రైతులు కవర్ క్రాపింగ్ సంరక్షణ పద్ధతులు పంట మార్పిడి బహు పంటలు అంతర పంటలు శాశ్వత పంటలు సహజ ఎరువులు రసాయన ఎరువులు తగ్గింపు క్రిమిసంహారక రసాయనుల తగ్గింపు పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నీటి వినియోగ సామర్థ్య చర్యలు బాల కార్మికుల నిర్మూలన మరియు కార్మికుల యొక్క వేతనం హక్కుల గురించి పత్తి వేరేటప్పుడు నీలువ చేసేటప్పుడు రవాణా చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగిందని తెలిపారు.అనంతరం రైతులకు వేప నూనె పి.ఎస్.బి లింగాకర్షక బుట్టలు జిగురు అట్టలు విటా ప్రో కె పీ పీఈ కిట్లు రైతులకు అందజేశారు..ఈ కార్యక్రమంలో కార్యదర్శి దిలీప్ క్షేత్ర పరిశీలకులు రాజశేఖర్,రాజు గ్రామ రైతులు పాల్గొన్నారు

# గ్రీన్ ఫీల్డ్ పనులు అడ్డుకున్న రైతులు



**ముత్తారం, అక్టోబర్ 29(జనం సాక్షి)** ముత్తారం మండలం పోతారం కసనపల్లి వద్ద జరు గుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను స్థానిక రైతులు బుధవారం అడ్డుకున్నారు. తమకు తగిన పరిహారం అందించకుండానే పనులు ప్రారంభించ కూడదని వారు స్పష్టం చేశారు. డబ్బులు చెల్లించకుంటే రోడ్డుపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న తహసీ ల్దార్ ముత్తారం, ఎస్సై రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదా యించారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన వారికి మార్కెట్ ధర ప్రకారం న్యాయమైన పరిహారం అందేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తహసీల్దార్ తెలిపారు. అలాగే ఉద్యాన, వ్యాపార పంటలకు, బోర్లు కోల్పోయిన రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనం సాక్షి)**రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల భాగంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పోలీస్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి హాజరయ్యారు. ఎల్లారెడ్డి డివిజన్ పోలీస్ సిబ్బంది, సీఐ రాజారెడ్డి ఎస్ఐలు,ప్రజా ప్రతినిధులు, యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో రక్తం అందక చాలా మంది మృత్యువాత పడుతున్నారన్నారు. యువత సన్మార్గంలో పయనించి శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోలీసులకు సహకరించాలన్నారు. పోలీసులు ప్రజల కోసమే 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారన్నారు. రక్తదానం చేయడం ద్వారా చాలా మందికి జీవదానం లభిస్తుందని, ఇది పునర్జన్మతో సమానమని వారు పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం మంచిదన్నారు. అనంతరం మృతి చెందిన పోలీస్ అమరవీరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి ఎస్సైలు బొజ్జ మహేష్, భార్గవ్, ఆంజనేయులు, ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్,దీపక్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ జనరల్ సెక్రటరీ జోషి శ్రీధర్, మండల చైర్మన్ జనార్దన్ రెడ్డి, తల సేమియా సిబ్బంది రెడ్ క్రాస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డిలో ఘనంగా గోమాతాష్టమి పూజలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనం సాక్షి)**గోమాతాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మాతృ శక్తి దుర్గా వాహిని ప్రఖండ రామారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానంలో గోవులకు పూజ చేయడం జరిగింది.విశ్వహిందు పరిషత్ కామారెడ్డి జిల్లా కోశాధ్యక్షులు అమ్ముల శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా సహకార దర్శి గంగాధర్, కామారెడ్డి జిల్లా విహెచ్పి సత్సంగ్ ప్రముఖం శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా బజరంగ్దళ్ సాహసనీయులతో కడెం సాయి కుమార్, రామారెడ్డి పకండ కార్యదర్శి కోటూరు విజయకుమార్, కామారెడ్డి జిల్లా మాతృశక్తి సహ సంయోజకా పుష్పలత. కామారెడ్డి జిల్లా దుర్గా వాహిని సాహసంయుజక భవాని, సేవ ప్రముఖ భాస్కర్, దండబోయిన సంజీవ్, గురజాకుంట స్వామి, వడ్ల కళ్యాణ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన

### ఎమ్మెల్యే విజయ రమణ రావు



**సుల్తానాబాద్,అక్టోబర్ 29(జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీఉప ఎన్నికల్లో పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గత మూడు రోజులుగా ప్రచారంలో పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తను బాధ్యత తీసుకున్న డివిజన్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమాయాత్తం,చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు. సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఎమ్మెల్యే విజయరమణారావుతో ప్రచారంలో పాల్గొంటున్నారు.

## రైస్ మిల్లు బాయిలర్ పేలి ఇద్దరికీ గాయాలు

### ఒకరి పరిస్థితి విషమం



**సుల్తానాబాద్,అక్టోబర్ 29(జనంసాక్షి) :** మండలంలోని కాట్నపల్లి శివారులో గల కనకదుర్గ రైస్ మిల్లులో బుధవారం ఉదయం బాయిలర్ పేలి రైసు మిల్లులో పనిచేసే ఇద్దరు కార్మికులకు గాయాల య్యాయి. ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వివరాల్లోకి వెళితే కనకదుర్గ రైస్ మిల్లులో గంగారపు కుమార్, రామస్వామి అను ఇద్దరు కార్మికులు పనిచేస్తుండగా ఒకేసారి బాయిలర్ పేలుడు సంభవించడంతో రామస్వామికి, కుమార్కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కుమారును రామస్వామిని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేస్తున్నారు. కాగా గంగారపు కుమార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. బాయిలర్ పేలడంతో దాదాపు రెండు కోట్ల నష్టం వాటిల్లినట్టు రైస్ మిల్లు యజమాని మోరపల్లి తిరుపతిరెడ్డి తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్,అక్టోబర్ 29(జనంసాక్షి) :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవ సరం అయితే తప్ప బయటకు రావద్దని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ కోరారు. బుధవారం ఎస్సై శ్రావణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ నేపథ్యంలో మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు నమోదైనయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఇండ్లలోనే ఉండాలని కోరారు. శిథిలవస్థలో ఉన్నటువంటి ఇండ్ల నుండి ఇతర ఇండ్లలోకి వెళ్లాలని సూచించారు. వరదలతో ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖకు సమాచారం అందజేయాలని ఎస్ఐ శ్రావణ్ కుమార్ సూచించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

**ఆర్మూర్, అక్టోబర్ 29 (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాలను స్మరిస్తూ ముందుకు సాగడం అందరి బాధ్యతని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్, బాల్కొండ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తుచేస్తూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. శాంతి భద్రతలో పోలీసులు తమ వంతు విధుల నిర్వహణకు కృషి చేస్తున్నారన్నారు. ఆర్మూర్ నుండి సుమారు ఒక 183 మంది, బాల్కొండ నుండి వందకు పైగా యువత పెద్ద ఎత్తున ముందుకు వచ్చి రక్తదాతలుగా నిల్చారని చెప్పారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా ఏలాంటి ఘటన జరిగిన సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, ఆర్మూర్ పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్, భీమ్గల్ పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్, మోర్తాడ్ ఎస్సై రాము, వివిధ మండలాల ఎస్సైలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.



## నవంబర్ 1న ఛలో హైదరాబాద్ దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన

### మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ



**గంభీరావుపేట అక్టోబరు 29 (జనం సాక్షి)**అక్టోబర్ 6 న సుప్రీం కోర్టులో చీఫ్ జస్టిస్ బిర్ గవాయి పై జరిగిన దాడి ని తీవ్రంగా కండిస్తున్నాం, ఈ దేశ అత్యున్నత న్యాయవేవస్థలో దాడి జరిగి 25 రోజులు గడిచిన న్యాయస్థానం మరియు కేంద్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని ఎందుకు కేసు చేసి నిందితుడు రాకేష్ కిషోర్ ను అరెస్ట్ చెయ్యలేదు, ఇది ముమ్మాటికీ బిర్ గవాయి దళితుడు కావడమేనసుప్రీం కోర్టులోనే న్యాయమూర్తుల పై దాడి జరిగితే ఈ దేశంలో దళితులకు రక్షణ ఎక్కడ ఉన్నదో భారత ప్రభుత్వం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలిబి ర్ గవాయి పై జరిగిన దాడి భారత రాజ్యాంగం మరియు యావత్తు దళితుల ఆత్మ గౌరవం మీద జరిగిన దాడిగా భావిస్తున్నాంమంద కృష్ణ మాదిగ డిమాండ్ ప్రకారం వెంటనే భారత అత్యున్నత న్యాయస్థానం మరియు కేంద్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని నిందితుడు రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్ట్ చెయ్యాలిదాడి చేసింది ఎంత పెద్ద వేవస్థ అయిన లేదా వ్యక్తి అయిన మేము భయపడేది లేదుమాకు ఆత్మగౌరవం కంటే ఇంకేది ముఖ్యం కాదు భవిష్యత్తులో దళితుల పై ఇలాంటి దాడులు మళ్ళీ జరుగకుండా, బి ర్ గవాయి పై దాడి చేసిన నిందితుడు రాకేష్ కిషోర్ ను చట్ట పరంగా శిక్షించాలని భారత దేశం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో నవంబర్ 1న జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ను విజవంతం చెయ్యడానికి గంభీరావుపేట మండలం లోని అన్ని గ్రామాల నుండి దళిత నాయకులు,రాజ్యాంగం రక్షణ కోరుకునేవారు, ప్రజాస్వా మికులు ఎమ్మార్పీఎస్ నాయకులు బి హెచ్ పి ఎస్ మరియు ఎంఎస్పి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఇట్టి కార్యక్రమం ను విజయవంతం చెయ్యాలని నరేష్ తెలిపారు

## మైనర్ బాలికపై రేప్ పోక్సో కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష 30,000 జరిమానా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనం సాక్షి)**మైనర్ బాలికపై రేప్ చేసిన కేసులో నిందితునిపై ఫోక్సో చట్టం నమోదు చేసి యాబజీవ కారాగార శిక్ష 30 వేల రూపాయల జరిమానా. నేరస్థుడు ఎంతటి వారైనా, ఎంత దూరం వెళ్లినా చట్టం ముందు తప్పించుకోలేరని కేసులో శిక్ష పడుతు ందని తెలిసి విదేశాలకు పారిపోయిన చట్టపరమైన చర్యలు తీసుకొని నిందితుడిని కోర్టు ముందు హాజరు పరిచిన మరియు కేసు విచారణ చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక వ్యక్తి 8వ తరగతి చదువుతున్న తన కూతురు ఇంటి ప్రక్కన ఉంటున్న వరుసకు నానమ్మ అగువారి ఇంటిలో నానమ్మ వద్ద కేజీబీవీ స్కూలు నుండి సెలవులకు వచ్చినప్పుడు రాత్రిపూట వెళ్లి పడుకునేది. దసరా సెలవులకు వచ్చిన సందర్భంలో రాత్రి వెళ్లి పడుకున్న సమయంలో ఇంటి ప్రక్కన ఉంటున్న భూక్యా గణేశ్ తండ్రి: కనిరామ్ 26 అను వ్యక్తి తన కూతురిని నిద్రలో నుండి లేపి అరిస్తే చంపేస్తా అని భయపెట్టి బలవంతంగా శారీరక బలత్కారం చేశాడని తర్వాత ఆ విషయం ఎవరికి చెప్పద్దని భయపెట్టగా తర్వాత స్కూల్లో కొద్దిరోజుల తర్వాత అనారోగ్యానికి గురి కావడంతో తన కూతురు భూక్యా గణేశ్ శారీరక బలత్కారం చేసిన విషయం తెలిపిందని 13.01.2018 నాడు అతనిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని మాచారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.ఇట్టి కేసులో బాధితురాలితో సహా వారి ఇంటివారిని, చుట్టుపక్కల వారిని విచారించి నేరస్తుడగు భూక్యా గణేశ్ తండ్రి: కనిరామ్,26 ను అరెస్టు చేసినారు.అన్ని రకాల సాక్షాదారాలు అన్నింటిని సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి సిహెచ్, వి ఆర్ ఆర్ వర ప్రసాద్ ని%శీ%దితునికి జీవిత ఖైదు శిక్ష,30,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి కామారెడ్డి డిఎస్పి టి. లక్ష్మీనారాయణ, మాచారెడ్డి ఎస్ హెచ్ ఓ యం. కృష్ణ మూర్తి. పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఏఎస్పి బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్, ఎస్ హెచ్ ఓ అనిల్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్లు వి. జానకి రామ్, సిహెచ్.హరిప్రసాద్, ప్రకాష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## నవంబర్ 1న చలో హైదరాబాద్



**ముస్తాబాద్ అక్టోబర్ 29( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్మేట రాజు నిరసన తెలుపుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి గారి మీద జరిగిన దాడికి నిరసనగా .నవంబర్ 1న నిర్వహించే ఛలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో నుండి స్వచ్ఛందంగా సభకు తరలి రావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చుంచు మల్లన్న, షర్మిల శోభారాణి, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు నల్ల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కొల్లూరు నాగరాజు, ఎడ్ల వెంకటయ్య, ముక్క నరసయ్య, సుచ్చు సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## మాల్లూరు పల్లె దవఖానలో అందని సేవలు

### రెండు సంవత్సరాలుగా డాక్టర్ లేక అవస్థలు

**నిజాంసాగర్ అక్టోబర్ 29 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మారు మూలన ఉన్నటువంటి గ్రామాల్లో ప్రజలకు ఉచిత వైద్యం అందాలని ఆలోచనతో పల్లె దవఖానాలు నిర్మించారు. మల్లూరు పల్లె దావఖన ప్రారంభించి రెండు సంవ త్సరాలు గడుస్తున్నా వైద్యుడి ని నియమించకపోవడంతో గ్రామ ప్రజలుకు సరియైన వైద్యం అందడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో అనారో గ్యానికి గురైన వారు ప్రైవేటు ఆసుపత్రులకు ఆశ్రయిస్తున్నారు అదే అదునుగా భావించి ప్రైవేటు డాక్టర్లు రోగుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. మల్లూరు, మల్లూరు తాండ, జక్కాపూర్, వడ్డేపల్లి గ్రామాలకు ప్రజలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో పల్లెదవకానాలు నిర్మించిన ఎలాంటి ఫలితం లేకుండా కేవలం మాత్రలను మాత్రమే సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తున్నారు. సిబ్బంది కూడా అందు బాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మల్లూరు పల్లె దవఖానలో భవనం నిర్మించి వదిలేశారు అందులో విద్యుత్తు, మరియు మంచినీటి వసతి లేకపోవడంతో సిబ్బంది రోజు మొత్తం ఉండడం లేదు అధికారులు స్పందించి డాక్టర్ను నియమించి విద్యుత్తు, మంచినీటి వసతిని కల్పించి రోగుల బాధలు తీర్చా లని కోరుతున్నారు. ఈ విషయంపై మండల వైద్యశాఖ అధికారిని డాక్టర్ రోహిత్ కుమార్ ను జనం సాక్షి చరవాణిలో సంప్రదించగా ఫోన్లో ఇలాంటి స్పందన లేదు.



# ఇకపై సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్

## ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**వేములవాడ, అక్టోబర్ 29 (జనంసాక్షి):**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలు,వేములవాడ పట్టణానికి వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణనికి వచ్చే 5 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేశారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాలను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల,ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ-చాలాన్ జారీ చేయబడుతాయన్నారు. ఈఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం,చోరీ వాహనాలను గుర్తించడం,అనుమానిత వాహనాలు గుర్తించడం,నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.పట్టణ ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన ఐ ఏం ఎ వారిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రామ్మోహన్,రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం,ఎల్లగౌడ్, రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి జిల్లాలో భారీ స్పందన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనం సాక్షి)**అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయం, యెల్లారెడ్డి, బాన్స్ వాడ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.అమరుల ప్రాణ త్యాగాల ఫలితమే నేటి ప్రశాంత, శాంతియుత జీవనం.జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 195 మంది ప్రజలు, యువత, పోలీసులు.స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి, యువతకు ఆదర్శంగా నిలిచిన జిల్లా ఎస్పీ రక్తదానం చేయండి, ప్రాణదాతలుగా నిలవండి జిల్లా ఎస్పీ యం రాజేశ్ చంద్ర పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల లో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో బుధవారం కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఎస్పీ శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేయడం జరిగింది. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా యెల్లారెడ్డి సబ్‌డివిజన్ మరియు బాన్స్‌వాడ సబ్‌డివిజన్‌లలో కూడా రక్తదాన శిబిరాలు నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధినిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు నిర్వహిస్తున్నాం. నాతో పాటు అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుండా, కామారెడ్డి జిల్లా ప్రజలు, విద్యార్థులు, వివిధ సంఘాల యువకులు, స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. కామారెడ్డి జిల్లా కార్యాలయంతో పాటు బాన్స్ వాడ సబ్‌డివిజన్, యెల్లారెడ్డి సబ్‌డివిజన్‌లలో కలిపి మొత్తం 195 యూనిట్ల రక్తం సేకరించబడింది అని తెలిపారు.ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని. మీరు ఇచ్చే ఈ రక్తం ఆపదలో ఉన్న అనేక మంది ప్రాణాలను కాపాడుతుందని. కృత్రిమంగా తయారు చేయలేనిది మరియు అపారమైన విలువైనది కనుక రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్పీ అన్నారు.రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరఫున ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొని అమరవీరులకు నిజమైన నివాళులు అర్పించారు.రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన 195 యూనిట్ల రక్తం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ కు అందజేయబడింది.ఈ రక్తదాన శిబిరంలో జిల్లా అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డితో పాటు ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, కాలేజీ యజమానులు, పలు కాలేజీల ప్రిన్సిపాళ్లు, యువకులు, ఆటో డ్రైవర్లు మరియు వివిధ సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.అదే విధంగా జిల్లా వ్యాప్తంగా యెల్లారెడ్డి సబ్‌డివిజన్ మరియు బాన్స్ వాడ సబ్‌డివిజన్‌లలో కూడా ప్రజలు, యువకులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు మరియు వివిధ సంఘాల సభ్యులు సమాన ఉత్సాహంతో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని, పోలీసు అమరవీరుల త్యాగాలకు నివాళులు అర్పించారు.

## వీణవంక మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక అక్టోబర్ 29 (జనం సాక్షి)** వీణవంక లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలు మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న వరద డ్యామ్ లోకి వచ్చి చేరడంతో,ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతు గరిష్ట స్థాయికి చేరుకుంది.కావున బుధవారం మధ్యాహ్నం స్పిల్వే వరద గేట్లు ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.ప్రాజెక్టు దిగువన నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అలాగే పశువుల కాపర్లు,గొర్ల కాపర్లు,చేపలు పట్టేవారు,రైతులు,ఇసుక ట్రాక్టర్ వాళ్లు సామాన్య ప్రజలు మానేరు నది వద్దకు వెళ్ళవద్దు.ప్రజలు అత్యవసరమయితే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దు పాత ఇళ్లలో ఉండేవారు వేరే చోటికి వెళ్ళి ఉండాలి.చెరువులు,కుంటలు వాగు వద్దకు వెళ్లకూడదు.ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన పోలీసులకు సమాచారం అందించాలి.ఈ హెచ్చరికలు మానేరు నదికి వరదలు,తుఫాన్ ఉన్నన్ని రోజులు వరకు వర్తిస్తాయని ఎస్ఐ ఆవుల ఆవుల తిరుపతి మండల ప్రజలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## ఫారెస్ట్ అధికారులు ఏ పార్టీ సభ్యులో ప్రకటించాలి :సిపిఎం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జనం సాక్షి)**ఫారెస్ట్ అధికారులు నిజాం రజాకార్ల వారసులుగా వ్యవహరిస్తున్నారనిసిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ వ్యాకాస జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు అన్నారు.మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ గ్రామంలో గత 50 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న భూములకు వారికే హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005కు ముందు కబ్జాలో ఎవరైతే ఉన్నారో తెలంగాణ ప్రభుత్వం వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అయితే ఫారెస్ట్ అధికారులు పంట పొలాలను ధ్వంసం చేస్తూ బోరుబావులను బోరు పంపు సెట్లను పైప్లైన్లను తొలగిస్తూ అరాచకమైన పద్ధతిలో నిజాం రజాకార్లకు వారసులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంటే ఫారెస్ట్ అధికారులు పోడు రైతులను ఇబ్బందుల గురి చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడే విధంగా ఒత్తిడికి గురి చేస్తున్నారని వారు తీరు మార్చుకోకపోతే ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దీనికి ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు బాధ్యత వహించాలని ఇక్కడున్న షబ్బీర్ అలీ నర్సింగ్ రావులు బాధ్యత తీసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని, జి రమేష్ నర్సింలు, నగేష్, కోలపురం బాబు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుడు రక్తదానం



**గోదావరిఖని, జనంసాక్షి :**అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో ఉన్న మహిళకు గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో బుధవారం ఈసారపు శివకుమార్ రక్తదానం చేశాడు.కాగా శివకుమార్ మాట్లాడుతూ 78 సార్లు రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన రక్తదాత ప్రాణదాతలు అవార్డు గ్రహీత డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య స్ఫూర్తితో రక్తదానం చేశానని తెలిపాడు.రక్తదానం చేసిన ఈసారపు శివకుమార్‌ను కేకే క్యాపిటల్స్ చైర్మన్ కోట కుమార్ అభినందించారు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

## ఆయన జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్



**వేములవాడ, అక్టోబర్ 29 (జనం సాక్షి)** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమం విజయవంతం చేద్దాం అన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రిగా సేవలు అందించి ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875లో జన్మించడం జరిగింది. వారి 150వ జయంతి వేడుకలు రాష్ట్ర , జిల్లా బిజెపి వారి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 31 న జరిగే కార్యక్రమంలో వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాల్సిన అవసరం ఉంది కాబట్టి అందరూ కూడా వారి జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య, మెరుగు లక్ష్మణ్, జవ్వాజి రాజశేఖర్, సంపత్, బాలరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండలంలో వర్షం



**ముస్తాబాద్ అక్టోబర్ 29 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామా లలో వర్షం ప్రారంభమైంది మొంత తుఫాన్ కారణంగా వర్షం పరమమైంది వర్షానికి రోడ్లు జలమాయం అయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దవుతోంది అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**నిజాంసాగర్ అక్టోబర్ 29 (జనంసాక్షి)**

మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని లబ్ధిదారులకు ఎంపీడీవో శివకృష్ణ సూచించారు. బుధవారం నాడు మండలంలోని ఆరేపల్లి, అచ్చంపేట, బ్రాహ్మణపల్లి, వెలగనూరు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సందర్శించారు. ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇందిర మహిళలను నిర్మించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని అంగన్వాడీ సెంటర్ నిర్వాహకులకు సూచించారు. గ్రామాల్లో పరిశుద్ధ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం టెక్నీకల్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునికి సన్మానం

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29,( జనంసాక్షి )**

ఇబ్రహీంపట్నం మండలం లో టెక్నీకల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పత్తిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఉపాధి హామీ జిల్లా అసోసియేషన్ లో టెక్నీకల్ అసిస్టెంట్ ల జిల్లా అధ్యక్షునిగా మొన్న శుక్రవారం రోజున ఎన్నిక కాగా, వారిని బుధవారం నాడు తిమ్మాపూర్ లో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సల్ల గంగ నర్సయ్య, రాజేశని శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత..

**గంభీరావుపేట అక్టోబర్ 29 (జనం సాక్షి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గ్రామం రాజేశ్వరరావు నగర్ ఉదయం 10 గంటల సమయంలో తపాలా మల్లేశం తండ్రి వెంకటయ్య , వయస్సు (34) వద్దెర ఎలగందుల గ్రామం కొత్తపల్లి మండలం అను అతడు కరీంనగర్ నుండి కామారెడ్డి కి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తన లారీ లో ఇసుక నింపుకొని కామారెడ్డి లో అధిక ధరలకు అమ్ముటకు వెళ్లుచుండగా రాజేశ్వర్ నగర్ గ్రామం వద్ద పెట్రోలింగ్ లో పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా, ఇసుక లారీ ని ( టీఎస్ 02 యు బి 7377) నంబరు గల లారీ సీజ్ చేసి కేసు నమోదు చేసి నేరస్తుడైన లారీ డ్రైవర్ యజమాని అయినా తపాలా మల్లేశం ను రిమాండ్ కు తరలించామని ఏఎస్ఐ,గూడ దేవేందర్ రెడ్డి,తెలిపారు.

# మొంథా తుఫాను కారణంగా ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి.. తాసిల్దార్ మారుతి రెడ్డి

**గంభీరావుపేట అక్టోబర్ 29 (జనం సాక్షి ):**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజలకుమొంథా తుఫాను కారణంగా గంభీరావుపేట మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి పైనుండి ప్రవహించే అవకాశం ఉన్నది, కావున వ్యవసాయ పనులకు వెళ్ళే రైతులు,గొర్రెల కాపర్లు వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరియు రైతులందరూ వరి కుప్పలను టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలని సూచించారు.

# భారీ వర్షాలకు నేలంటిన వరి!

**రాయికల్ అక్టోబర్ 29(జనం సాక్షి ):**



అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు ఈదురు గాలులకు రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో అటకాపురం శ్రీనివాస్ అనే రైతు పండించిన మూడు ఎకరాల వరి పంట నేలనంటాయి. ప్రస్తుతం వరి పంట పండిన దశలో ఉంది. వరి పంట భారీ వర్షాలు ఈదురు గాలులకు నీట మునిగింది.

రెండు రోజుల వర్షాల కారణంగా వరి పంట నీట మునిగాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

# చిగురుమామిడి మండలంలో భారీ వర్షం...

## వరి,పత్తి పంటలకు తీవ్ర నష్టం..

## పలు గ్రామాల్లో ఇండ్లల్లోకి చేరిన వరద నీరు..

**చిగురుమామిడి అక్టోబర్ 29 (జనం సాక్షి):**

తుఫాన్ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీంతో వరి,మొక్కజొన్న,పత్తి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కొనుగోలు సెంటర్ల వద్ద ధాన్యం కుప్పలు తడిసిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్న పేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.సుందరగిరి గ్రామానికి చెందిన బాకం సదానందం ఇల్లు పూర్తి శిథిలావస్థకు చేరడంతోపాటు వరద నీరు ఇంట్లోకి వచ్చిందని,తమ పరిస్థితి మరి దారుణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు రోధిస్తూ తెలిపారు.సుందరగిరి గ్రామ ఊర చెరువులోకి వెళ్లే వరద నీరు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక తమ ఇళ్ళలోకి మురుగునీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని కన్నీటి పర్యంతమవుతున్నారు. శిథిలావస్థలో ఉన్న ఇల్లుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తే తమ ఇంటిని పునర్ నిర్మించుకుంటామని బాకం సదానందం కుటుంబ సభ్యులు కోరుతున్నారు.భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని తాహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.



# శ్రీ సత్యసాయి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

## -కన్వీనర్ నూక రమేష్

## -గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 29 (జనంసాక్షి) :**



పట్టణములోని శ్రీసత్యసాయి సేవా సమితి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్పందన, కృష్ణవేణి పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్యసాయి సేవా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పి.వెంకటస్వామి హాజరై వ్యాసరచన పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సత్యసాయి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆనంతరం ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ. సుబ్బారావు, పి. మల్లయ్య, లక్ష్మీనారాయణ, ఆనంతుల రాజు, లక్ష్మణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ..

## కరీంనగర్ లో రెండు రోజులపాటు శిక్షణ..

**చిగురుమామిడి అక్టోబర్ 29 ( జనంసాక్షి):**



లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్ లో భాగంగా నిరుద్యోగులకు శిక్షణఇచ్చి ఉపాధి అవకాశం కల్పిస్తున్న మని,ఈ అవకాశాన్ని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని కరీంనగర్ కో ఆర్డినేటర్ సింగమా రాజు,ఎన్ సీసీ కెప్టెన్,లీడ్ ఇండియా లింక్ కో ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1,2న వాగేశ్వరి డిగ్రీ కాలేజీ,గీతా భవన్ ప్రక్కన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలకు శిక్షణ సమన్వయ కర్త శ్రీనివాస్ 8897174794 ను సంప్రదించాలని కోరారు.

# మొక్కలు నాటుదాం.. పర్యావరణం కాపాడుదాం.. పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 29, (జనంసాక్షి ) :**

మొక్కలు నాటుదాం, పర్యావరణం కాపాడుదామని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ బుధవారం అన్నారు. గన్నేరు, జామ, బాదామ్, దానిమ్మ, మందార, అల్లేనేరేడు, సత్యనారాయణ, మైదాకు వివిధ రకాల 510 మొక్కలను ప్రజలకు పంపిణి చేయడం జరిగిందని రమేష్ తెలిపారు. పర్యావరణం పరీరక్షణలో భాగంగా 2011 సంవత్సరం నుండి ఇప్పటి వరకు గత 14 సంవత్సరాల నుండి మొక్కలు పంచడం జరుగుతుందన్నారు. నిరంతరం మొక్కలు నాటి పెంచాలని సామాజిక కార్యకర్త దుంపెన రమేష్ నారాయణపూరం నుండి మొదలుకొని మండలంలో మొత్తం అన్ని గ్రామాలు తిరిగి మొక్కలు పంపిణీ చేస్తున్నారన్నారు.

## కమాన్ పూర్ ఎంపీడీవో గా

# ప్రియాంక బాధ్యతల స్వీకరణ

**మంథని, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ఎంపీడీవో గా సాదినేని ప్రియాంక బుధవారం బాధ్యతలు చేపట్టారు. కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నూతన ఎంపీడీవోకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. గ్రూప్ 1 ఫలితాలలో 446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక ను పెద్దపెల్లి జిల్లా కేడర్ కు కేటాయించగా.. సాదినేని ప్రియాంక ను కమాన్ పూర్ ఎంపిడిఓగా కలెక్టర్ నియమించారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య..

**ముత్తారం అక్టోబర్ 29 (జనంసాక్షి) :**



ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన రాయినేని రాకేష్ (25) పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు వివరాలు ప్రకారం గుండె నరసయ్య లక్ష్మీలకు చెందిన కుమారుడు రాకేష్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాకేష్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది .